వరవరరావు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టండి

• ముంబై హైకోర్టుకు సుప్రీం ఆదేశం

హైదరాబాద్. ఆంధ్రప్రభ: విరసం నేత వరవరరావు బెయిల్ పిటిషన్‌పై వారం రోజుల్లోగా విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ముంబై హైకోర్టును ఆదేశిం చింది. వరవర రావుకు బెయిల్ మంజూరుపై గురువారం జరిగిన విచారణ అనం తరం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది జైల్లో వరవరరావు ఆరో గ్యంపై తగి న జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. బెయిల్‌ను తాము మంజూరు చేయలే మనీ, అయితే విచారణను నిర్దేశిత గడువులోగా ప్రారంభించాలని మాత్రమే ఆదే శాలు జారీ చేయగలమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వరవరరావు భీమా కోరే గాం కేసులో అరెస్ట్ అయి మహారాష్ట్రలోని ఎరవాడ జైలులో విచారణ ఎదు ర్కొం టు న్నారు. అనారోగ్యంతో భాదపడుతున్న తన భర్తకు బెయిల్ మం జూరు చేయా లని వరవరరావు భార్య హేమలత సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో జస్టిస్ యూయూ లలిత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం పై ఆదేశాలు జారీ చేసింది.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 23.39 లక్షలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : అనుమతి లేని లే అవుట్లలోని ప్లాట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) దరఖాస్తులు 23 లక్షల 39 వేలకు చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తొలుత ప్రకటించిన డెడ్‌లైన్ ఈ నెల 15 కాగా తుది గడువును ఈ నెల 31వ తేదీదాకా పొడిగించిన విషయం తెలిసిందే. పురపాలకశాఖ ప్రకటించిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రానికి వచ్చిన దరఖాస్తుల సంఖ్య 23లక్షల39వేల16కి చేరింది.

స్థానిక సంస్థ	మొత్తం దరఖాస్తులు
గ్రామ పంచాయతీ	9,83,062
మున్సిపాలిటీలు	9,72,043
మున్సిపల్ కార్పోరేషన్లు	3,84,746
మొత్తం	**23,39,851**

ఏపీలో మద్యం ధరల తగ్గింపు

అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి మద్యపాన ప్రియులకు ఊరట ఇచ్చింది. క్వార్టర్ బాటిల్ రూ.200 ఆపైన ఉండే మీడియం, ప్రీమియం బ్రాండ్లపై రేట్లను భారీగా తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రేట్ల తగ్గింపు శుక్రవారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటికే తక్కువ రకం మద్యంపై రేట్లు తగ్గించిన రాష్ట్ర ప్రభుత్వం.. మీడియం, ప్రీమియం బ్రాండ్ల రేట్లను భారీగా సవరించడం ద్వారా పొరుగు రాష్ట్రాల నుంచి వస్తున్న అక్రమ మద్యానికి చెక్ పెట్టింది. గత సోమవారం పొరుగు రాష్ట్రాల నుంచి మూడు మద్యం బాటిళ్లు తెచ్చు కోవడం నిషేధించిన ప్రభుత్వం రేట్ల సవరణ ద్వారా మద్యపాన ప్రియులకు శుభవార్త చెప్పింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం భారీగా రేట్లు సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీలో 2 నుంచి మోగనున్న బడిగంట

• అదే రోజు తెరుచుకోనున్న కళాశాలలు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా వాయిదాపడుతూ వస్తున్న విద్యాసంస్థల ప్రారంభానికి, ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. కేంద్ర ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు నవంబర్ 2 నుంచి పాఠశాలలు, కాలేజీలు తెరవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కరోనా ప్రభావం పూర్తిగా తగ్గకపోవడంతో అనేక పటిష్ట రక్షణ చర్యల మధ్య స్కూళ్లు, కళాశాలలను తెరిచేందుకు ఏర్పాట్లు చేసు న్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ రెండో తేదీ నుంచి మిగతా వాటికి సంబంధించి తరగతులు మొదలు పెట్టనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మూడు దశల్లో రోజు విడిచి రోజు తరగతులను నడపనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 2 నుంచి పాఠశాలలు, కాలేజీలు పునః ప్రారంభం కానున్నాయి.

ఏజెన్సీ గిరిజనులకు ఊరట

• చట్టానికి లోబడి క్రమబద్ధీకరణ

• ప్రత్యేక జీవో జారీ చేసిన ప్రభుత్వం

• హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న గిరిజనులు

ఆదిలాబాద్, ప్రభన్యూస్ బ్యూరో : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు ఊరట లభించింది. 1/70 చట్టానికి లోబడి క్రమ బద్ధీకరణ చేపట్టాలని తెలంగాణరాష్ట్ర ప్రభు త్వం జీవో నంబర్ 822/ టీడబ్లు ఎల్‌టీఆర్ 2020 పేరిట తాజాగా ఉత్తర్వు లు జారీ చేయడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తొలుత రాష్ట్ర ప్రభు త్వం రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్‌ను అమ లుచేస్తామని ప్రకటించడంతో ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో ఒక్క సారిగా అగ్గి రాజుకుంది. ఆందోళ నలు ఉవ్వెత్తున ఎగి సాయి . ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా రోజు రోజుకు ఉద్యమం ముదురుతున్న నేపథ్యం లో సర్కార్ పునరాలోచనలో పడింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులు ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా మహాధర్నాలు, ర్యాలీలు చేపట్టి తీవ్ర నిరసన చేపట్టారు. జిల్లాలోని ఇచ్చోడ, సిరికొండ, ఇంద్రవెల్లి, ఉట్నూర్‌ల తోపాటు నార్నూర్, జైనూర్ సిర్పూర్ యులలో వేలాది గిరిజనులు రోడ్లమీదికి వచ్చి నిరసనకు దిగారు. ఇదేవిషయమై అధికారుల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు వినతుల వెల్లువ రావడంతో పునసమీక్షించింది. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా భద్రాద్రి-కొత్తగూడెం, ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో 1/70 ప్రత్యేక చట్టం ఉండటంతో చట్టానికి లోబడి క్రమబద్ధీకరణ చేపట్టాలని ఉత్తర్వులు జారి చేసింది. ఇంతకుముందులాగే ఏజెన్సీ ప్రాంతాలకు జారీ చేసిన ప్రత్యేక ఆదేశాల ప్రకారం ఈ కొత్త జీవోను అమలు చేయాలని అధికారులకు తాజా ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీలో గిరిజనేతర ప్లాట్లు కొనుగోలు చేసిన ఏళ్ల నిర్మాణాల్లో ఉన్న దానికి ఎల్ఆర్ఎస్ వర్తించదు. అక్కడ 1/ 70 చట్టానికి లోబడి క్రమబద్ధీకరించనున్నారు. ఈమేరకు పంచాయతీ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. వాస్తవానికి ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులు ప్లాట్లు కొనుగోలు చేయ రాదనే నిబంధనలు ఉన్నాయి. 1970లో చట్టం అమలుకు ముందు క్రయవిక్రయాలు జరిగిన ఆతర్వాత మార్పులు చేశారు. ఈచట్టం మేరకు ఏజెన్సీలో దశాబ్దాలుగా నివసిస్తున్న గిరిజనేతరులు భూమి విక్రయించాలంటే గిరిజనులకే అమ్మాలి. గిరిజనులు అమ్మాలన్న అక్కడి గిరిజనులకే విక్రయించాలి. అయితే ఉపాధి, వ్యాపారం ఇతర పనులతో చాలా మంది గిరిజనేత రులు ఏజెన్సీ ఏరియాలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. చాలాచోట్ల స్థిరాస్తివ్యా పారానికి రెక్కలు వచ్చాయి. అయితే రిజిస్ట్రేషన్‌లు చెల్లకపోవడంతో బాండ్ పేపర్‌పైన ఒప్పందం రాయించుకుని సరిపెట్టుకుం టున్నారు. ఇంటి నిర్మాణం చేపట్టిన దానికి అనుమతి ఇవ్వరు. అయితే కొత్తగా ఎల్ఆర్ఎస్ పథకం పై ఏజెన్సీలో అమలుతీరు పై సందేహాలు వ్యక్తమయ్యాయి. నిరసనలు వ్యక్తమవడంతో వీటిని నివృత్తి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 1/70 చట్టానికి లోబడి చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అయినా అధికారికంగా ఉత్తర్వులు రావడంతో అధికారులు కూడ ఇదేవివరిస్తున్నారు. మొత్తానికి ఏజెన్సీ గిరిజనులకు కొత్త జీవోతో ఊరట లభించినట్లయింది.

గొర్రెకుంట కేసులో పోలీసులకు డీజీపీ అభినందన

హైదరాబాద్. ఆంధ్రప్రభ: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గొర్రెకుంట హత్యల కేసులో నిందితుడు సంజయ్‌కుమార్‌కు 25 రోజుల్లో శిక్షపడేలా కృషి చేసిన పోలీసులను డీజీపీ డాక్టర్ ఎం.మహేందర్ రెడ్డి గురువారం అభినందిం చారు. పోలీస్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డీసీపీ కె.వెంకటలక్ష్మి, ఏసీపీ జి.శ్యాంసుందర్, అదనపు పీపీ ఎం.సత్యనారాయణ, ఈ కేసులో పూర్తి సహాయ సహకారాలు అందించిన మాజీ పోలీస్ కమిషనర్ వీ.రవీందర్‌తో పాటు మొత్తం 12 పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించి, తగు పుర స్కారాలను అందించారు.

ఫోటోగ్రాఫర్‌కు డీజీపీ అభినందన

హైదరాబాద్‌లో వరదల సందర్భంగా పోలీ సులు చేసిన సహాయ కార్య క్రమాలపై ఫోటో తీసిన సతీష్‌లాల్‌ను డీజీపీ ట్విట్టర్ ద్వారా అభినం దించారు. తమ పై ప్రజలు పెట్టుకున్న ఆశలకు తాము చేస్తున్న సేవలకు ఈ ఫోటో నిదర్శన మన్నారు. ఫోటోగ్రఫి కాంటెస్ట్‌లో ఈ ఫోటో మూడవ ఉత్తమ బహుమతి గెలుచుకుంది.

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC
శేరిలింగంపల్లి జోన్, జహెచ్ఎంసి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఎన్ఐటి నెం. 25/ఎడిఇ/ఎస్ఎల్‌టిజెడ్/జహెచ్ఎంసి/2020-21 తేది: 28-10-2020
పని పేరు: శేరిలింగంపల్లి సర్కిల్-20 ఎస్ఎల్‌టిజెడ్, జహెచ్ఎంసిలో ఓఆర్ఆర్ సర్కిల్ నుండి వార్డు నెం. 105 యొక్క నామకోరాగూడ గ్రామం మెయిన్ రోడ్డు వరకు బిటి రోడ్డు వేయుట(బ్యాచ్ నెం.1). అంచనా మొత్తం రూ. లక్షలలో: రూ.110.00 లక్షలు. ప్రారంభ తేదీ/ బిడ్డ స్వీకరణకు చివరి తేదీ & సమయం: 31-10-2020న మ.3.00గం.లు/07-11-2020న మ.3.30గం.లు., అధికారి పేరు & చిరునామా, సెల్ నెం.: ఎస్ఇ,ఎస్ఎల్‌టిజెడ్, జహెచ్ఎంసి, సెల్ నెం: 7995077950.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, శేరిలింగంపల్లి జోన్, జహెచ్ఎంసి
Ro No. 6383-PP/CL/Advt/1/2020-21, Dt. 29.10.2020

DECCAN CEMENTS LIMITED
CIN: L26942TG1979PLC002500
Regd. Office: "Deccan Chambers", 6-3-666/B, Somajiguda, Hyderabad – 500 082
Phone No.040-23310168, Fax No.040-23318366
E-mail: secretarial@deccancements.com; website: www.deccancements.com
ప్రకటన
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 29 అనుసరించి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా 30 సెప్టెంబరు 2020తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఇతర విషయాలతో పాటు పరిశీలించుటకు మరియు ఆమోదించుటకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం కంపెనీ యొక్క సమోదిత కార్యాలయం వద్ద మంగళవారం 10, నవంబరు, 2020న జరుగనున్నది.
ఈ ప్రకటన కలిగియున్న సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.deccancements.com మరియు స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్ : www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ : www.nseindia.com పై కూడా అందుబాటులో ఉంటుంది.
for Deccan Cements Limited
Sd/-
Place : Hyderabad
Date : 29th October, 2020
Bikram Keshari Prusty
Company Secretary

GAYATRI PROJECTS LIMITED
GAYATRI
Regd.& Corp.Office: 6-3-1090, B-2, TSR Towers, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500 082. Telangana, INDIA. Tel: 040-2331 0330, 2331 4296 ;
E mail: cs@gayatri.co.in Web: www.gayatri.co.in
CIN: L99999TG1989PLC057289
ప్రకటన
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క 47(1)తో చదవబడే రెగ్యులేషన్ 29 ననుసరించి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెప్టెంబరు 30, 2020తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఇతర విషయాలతో పాటు పరిశీలించుటకు మరియు ఆమోదించుటకు గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్ల బోర్డు సమావేశం గురువారం నవంబరు, 05 2020న జరుగును.
ఈ సమాచారం కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com మరియు బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com పై కూడా లభించును.
For GAYATRI PROJECTS LIMITED
Sd/-
Place:Hyderabad (CHETAN KUMAR SHARMA)
Date :October 29, 2020 Company Secretary & Compliance Officer

అన్ని వర్గాల వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకే గురుకులాలు

• మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : అన్ని వర్గాల వారిని ఉన్నత విద్యావం తులుగా తీర్చిదిద్దేందుకే సీఎం కేసీఆర్ గురుకుల పాఠశాలలను నెల కొల్పారని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గతంలో గురుకులాలు పేరుకే ఉండేవని, ఇప్పుడు పాఠశాలలతో పాటు మౌళిక సదుపాయాలు పెరిగి నాణ్యతతో కూడిన ప్రమాణాలతో విద్యనందిస్తున్నామని మంత్రి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటి రెండవ బోర్డు ఆఫ్ గవర్నర్స్ సమావేశం గురువారం సంక్షేమ భవన్‌లో జరిగింది. మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో గురుకులాలను మరింత బలోపేతం చేసేందుకు, విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చిం చారు. ఉత్తమ పనితీరు కబబర్చిన మామిడాల ప్రవీణ్, ఎంపీ రంగారెడ్డి, రామలక్ష్మణ్‌లను మంత్రి కొప్పుల ఈశ్వర్ సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ బాలికలకు డిగ్రీ కళశాలలు ఉన్నాయని, బాలురకు కూడా డిగ్రీ కళాశాలలను ప్రారంభించాల్సిన అవసరం ఉంద న్నారు. విదేశాలలో ఉన్నత విధ్యనభ్యసించేందుకు గాను ప్రభు త్వం రూ. 20 లక్షలను ఉచితంగా అందజేసిందని మంత్రి తెలిపారు. ఈ పథకం గురించి విస్తృతంఆ ప్రచారం చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు మరింత అవ గాహన పెంపొందిచాలని సూచించారు. గురుకులా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఇప్పటి వరకు చేపట్టిన పనులు, చేయనున్న పనులను పవర్ పాయంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు విజయ్‌కుమార్, యోగితారాణా, ఉమర్ జలీల్ పాల్గొన్నారు.

అల్లుడిని హత్య చేసిన అత్త

• రామాంతపూర్‌లో ఘటన • వివాహేతర సంబంధమే కారణం

• పోలీస్టేషన్‌లో లొంగిపోయిన నిందితురాలు

హైదరాబాద్/ఉప్పల్, ప్రభ న్యూస్ : మానవీయ సంబంధాలను మంట గలుపుతూ ఇద్దరి మధ్య ఉన్న వివాహే తర సంబంధం హత్యకు దారితీసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతా పూర్ లోని శ్రీనగర్ కాలనీకి చెందిన వి.అనిత (38)కు 20 ఏళ్ల క్రితం బాబు రావుతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమా రుడు ఉన్నారు. అయితే 10 ఏళ్ల క్రితం బాబు రావు తన భార్యను వదిలేసి వెళ్లిపోవడంతో అప్పటినుంచి అనిత క్యాటరింగ్ పని చేస్తూ, తన పిల్లలతో కలిసి నగరం లోని మీర్‌పేట్‌లో నివాసముం టోంది. ఈ నేపథ్యంలో క్యాట రింగ్ పనిలో పరిచయమైన పేరం నవీన్ కుమార్ (32)తో అనితకు వివాహేతర సంబం ధం ఏర్పడింది.

నవీన్‌కుమార్ తరచూ ఆమె ఇంటికి వెళుతూ ఉండేవాడు. ఇదే క్రమంలో అతనితో వారి సంబంధాన్ని కొనసాగించడం కోసం 2019లో అనిత తన పెద్ద కుమార్తెను నవీన్ కుమార్‌కు ఇచ్చి వివాహం చేసింది. వివాహం జరిగిన నెల రోజులకే విషయం తెలుసుకున్న ఆమె కుమార్తె ఆత్మహత్య చేసుకొని మృతిచెందడంతో మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో అనిత, నవీన్ కుమార్ లపై కేసు నమోదైంది. బెయిల్‌పై బయటకు వచ్చిన అనిత సికింద్రాబాద్ లోని పార్సిగుట్టలో నివాసం ఉంటుండగా, నవీన్ విజయవాడకు వెళ్లిపోయాడు. అయితే ఈనెల 11వ తేదీన అనిత గురించి సమాచారం తెలుసుకున్న నవీన్.. ఆమె కారణంగానే తన జీవితం పాడైపోయిందంటూ రామంతా పూర్‌లోని నివాసానికి తీసుకువచ్చి ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. వేధింపు లకు తట్టుకోలేక అనిత అతడిని హత్య చేయాలని నిర్ణయించు కుంది. ఆ మేరకు బుధవారం అర్ధరా త్రి నవీన్ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న కత్తితో అతడి ఒంటిపై తీవ్రంగా గాయపరిచి హత్య చేసింది. అనంతరం గురువారం ఉదయం ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసుల ఎదుట తన నేరాన్ని ఒప్పుకొని లొంగిపోయింది. ఈ మేరకు ఉప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్ రంగస్వామి సుమోటో గా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూ.సే) శాఖ
ఫారం-సి
నోటిఫికేషన్
(10ఎ మినహాయింపు ఇవ్వబడిన చట్టం యొక్క సెక్షన్ 11 క్రింద)
(రూల్ 6/12 చూడగలరు)
నెఱబ్ నెం.హెచ్ఎమ్డి-145 తేది: 27-10-2020
నెం.ఎ/116/వాల/2020 తేది: 27-10-2020
హైదరాబాద్ జిల్లా, బహదూర్‌పుర మండలం, కిషన్‌బాగ్ గ్రామంలో మొత్తం 950.84ఎ.గల భూమి పెహాడీ పహాడీ పార్కు యొక్క ప్రహరీగోడ నుండి కిషన్ బాగ్ నాలా - 1 యొక్క భాగంగా కిషన్‌బాగ్ రోడ్డు క్రాసింగ్ వరకు ఆర్‌యుబి రైలింగ్ గోడ నిర్మించుటకు అవసరమైఉన్నదని తెలంగాణ ప్రభుత్వం / స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) & కమిషనర్, జహెచ్ఎంసి వారు భావిస్తున్నారు.
కావున దిగువ ఇవ్వబడిన వివరణాత్మక వివరణ ప్రకారం కొట్టి హెచ్చుతగ్గులతో 950.84 ఎ.గల విస్తీర్ణంగల ప్రాంతిక కొలతలుగల భూమి హైదరాబాద్ జిల్లా, బహదూర్‌పుర మండలం, కిషన్ బాగ్ గ్రామంలో పై సదరు ప్రాజెక్టు కొరకు సేకరించుటకు ప్రతిపాదించబడినదని ఇందుమూలముగా తెలియజేయబడుచున్నది.

క్ర నెం	అవరణ ముల నెం.	బ్లాక్ రకం	భూ మి ర కం	విస్తీర్ణం ఎ.గ. లలో	ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	నెట్టు రకం	నెట్టు సంఖ్య	నిర్మాణాలు: బిడి	ఫ్లింత్ ఏరియా ఎ.గ లలో
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1		యజమాని	-	71.5	యజమాని/ అనుభవదారు	స్కెచ్ ప్రకారం				--	--	--	--
2	19-5-9/ 99/ఎ/1	యజమాని	-	46.58	అనిల్ కుమార్ పాండ్య					--	--	--	--
3	19-5-9/ 99/ఎ/1	యజమాని	-	46.58	రేఖారేవి పాండ్య					--	--	--	--
4	19-5-484/1/8	యజమాని	-	46.58	వీరేందర్ భోహతి					--	--	--	--
5	19-5-484/1/ఎ	యజమాని	-	34.66	టి. సతీష్					--	--	--	--
6	19-5-484/1/సి	యజమాని	-	39	గౌస్ మహ్మద్ ఖాన్					--	--	--	--
7	19-5-484/2/1	యజమాని	-	45.5	రాంచంద్ర హజారి					--	--	--	--
8	19-5-484/2	యజమాని	-	34.66	మహ్మద్ జావీద్					--	--	--	--
9	19-5-484	యజమాని	-	31.74	మహ్మద్ అజ్మత్					--	--	--	--
10	19-5-484	యజమాని	-	17.33	యజమాని/ అనుభవదారు					--	--	--	--
11	19-5-484	యజమాని	-	44.41	ఎండి. జావీద్					--	--	--	--
12	19-5-484/1	యజమాని	-	37.91	ఎండి. సలాహుద్దిన్	స్కెచ్ ప్రకారం				--	--	--	--
13		యజమాని	-	56.33	రోహిత్ శర్మ					--	--	--	--
14	19-5-484/5	యజమాని	-	91.27	సంతోష్ అగర్వాల్					--	--	--	--
15		యజమాని	-	67.88	యజమాని/ అనుభవదారు					--	--	--	--
16	19-5-76 /2/13/ఎ	యజమాని	-	47.65	ఎండి. రిజ్వాన్					--	--	--	--
17		యజమాని	-	54.83	ఎండి. జాఫర్					--	--	--	--
18		యజమాని	-	112.6	మజిద్ & ఇతరులు					--	--	--	--
19	19-5-10 /3/ఎ/1, ఎ/2,ఎ/3	యజమాని	-	23.83	కె. రామస్వామి					--	--	--	--
		మొత్తం		950.84									

భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం 21 ఆఫ్ 2017) సవరించబడిన విధంగా భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం 30/ 2013) యొక్క సెక్షన్ 11(1) నిబంధనల క్రింద సంబంధించిన వారందరికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయబడినది.
ఈ భూమి యొక్క స్పెషల్ కలెక్టర్ & కమిషనర్, జహెచ్ఎంసి, హైదరాబాద్ వారి కార్యాలయంలో ఏ పని రోజునైనా పనివేళలలో పరిశీలించగలరు. తెలంగాణ ప్రభుత్వము / స్పెషల్ కలెక్టర్ కం తగు ప్రభుత్వం వారు అధీకృత అధికారి అనగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ, జహెచ్ఎంసి, హైదరాబాద్ మరియు అతని సిబ్బందికి సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో నిర్దేశించిన మరియు ఏర్పాటు చేసిన విధంగా వారి పనిని తగిన విధంగా చేపట్టుట కొరకు అవసరమైన అన్ని ఇతర విధానాలు మరియు సర్వే సాయిలోకి బోరు లేదా త్రవ్వకం ఏదేని భూమి లెవట్టి తీసుకొనుట, భూమి సర్వే చేయుటకు మరియు అందులో ప్రవేశించుటకు అధికారమిస్తున్నారు.
చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద స్పెషల్ కలెక్టర్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి భూమి యొక్క ఎలివేషన్లు లాండ్‌మార్క్స్ అనగా అమ్మకం / కొనుగోలు మొదలగునవి లేదా అటువంటి భూమిపై ఏదేని రుణభారాలు సృష్టించుట ఏ వ్యక్తి చేయకూడదు.
సేకరణకు సంబంధించి ఏదేని అభ్యంతరాలు ఉన్న యెడల మరియు నష్టపరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంట్ కొరకు ప్రభావితమయిన / ఆసక్తిగల వ్యక్తులందరి నుండి కైయిలు స్పెషల్ కలెక్టర్ / అధీకృత అధికారి వారి సమక్షంలో చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా ఈ నోటిఫికేషన్ ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు) లోపు భూమిలో ఆసక్తి గల వ్యక్తి తెలుపగలరు.
సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (భూ.సే.), జిహెచ్ఎంసి, హైదరాబాద్
సం/- స్పెషల్ కలెక్టర్ (భూ.సే) & కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్
Dipr No.787/LA/PP-Advt/Agency/2020-21

దుబ్బాకకు కేంద్ర బలగాలు పంపాలి

• కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు ఎంపీ కోమటిరెడ్డి లేఖ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దుబ్బాక ఉప ఎన్నికలు సజావుగా జరిగేందుకు కేంద్ర బలగాలను పంపాలని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్ర ఎన్నికల కమి షనర్‌కు గురువారం లేఖ రాశారు. ఉప ఎన్నికలు స్వేచ్ఛగా.. పాద ర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీఆర్ఎస్, బీజేపీలు అక్రమ మార్గంలో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు రాసిన లేఖలో కోమటిరెడ్డి పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందర్‌రావు బంధువుల ఇళ్లలో డబ్బులు దొరకగా.. రాష్ట్ర మంత్రి హరీష్‌రావు తన అధికారాన్ని ఉపయోగించుకుని ప్రత్యర్థి పార్టీలను భయబ్రాం తులకు గురిచేస్తున్నారన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగొలు చేయాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రైతుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో నష్టపో యిన పంటల నష్టాన్ని ప్రభుత్వం ఇప్పటి వరకు అంచనా వేయలేదని ఆయన విమర్శించారు. గురు వారం ఆయన అసెంబ్లీ ఆవరణలో మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. మహారాష్ట్ర, ఏపీ ప్రభుత్వాలు కేంద్రంతో సంబంధం లేకుం డానే ఎకరానికి రూ. 10 వేల పరిహారం ఇస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో కేవలం రూ. వెయ్యి కోట్ల పంట నష్టపోయినట్లు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇవ్వడం సిగ్గు చేటన్నారు. తడిసిన, రం